క్లుప్తంగా

పోమనాయక్ సేవలు మరువలేనివి



ములుగు: హోంగార్డుగా పోమనాయక్ చేసిన సేవలు మరువలేనివని ఎస్పీ శబరీష్ అన్నారు. పోలీస్‌శాఖలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డు పోమనాయక్‌ను పోలీస్ కార్యాలయంలో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. సోమవారం నిర్వహించిన ఉద్యోగ విరమణ సభలో పోమనాయక్ ఆయన సతీమణిని ఎస్పీ శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా పలు వురు మాట్లాడుతూ ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం, రిజర్వ్‌డ్ ఇన్‌స్పెక్టర్ వెంకటనారాయణతో పాటు తదితరులు ఉన్నారు.

వాహనాల తనిఖీ



వాజేడు: మండల పరిధిలోని ఇప్పగూడెం క్రాస్ వద్ద జాతీయ రహదారిపై పోలీసులు సోమవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఎస్సై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు అందులోని బ్యాగులను, లగేజీని సోదాలు చేశారు. ఛత్తీస్‌గఢ్ నుంచి వస్తున్న వాహనాలతో పాటు తెలంగాణ నుంచి ఛత్తీస్‌గఢ్‌కు వెళ్తున్న వాహనాలను ప్రత్యేకంగా తనిఖీ చేశారు. ప్రయాణికుల వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు కొత్త వ్యక్తులు, అపరిచితులు, అనుమానితులు తారస పడితే సమాచారం ఇవ్వాలని వాహనదారులను ఆదేశించారు. నగదు తరలింపులపై ప్రత్యేక శ్రద్ధను కనబర్చారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



మధుసూదన్‌రావు మృతదేహం

వెంకటాపురం(కె): మండల పరిధిలోని పాత్రాపురంలో పురుగులమందు తాగి వ్య క్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సో మవారం చోటుచేసుకుంది. పోలీసుల కథ నం ప్రకారం.. పా త్రాపురం గ్రామానికి చెందిన కాక మధుసూదన్‌రావు (35) మణుగూరులోని సింగరేణిలో విధులు నిర్వహిస్తున్నాడు. పదేళ్ల క్రిందట వి వాహం జరిగిందని తెలిపారు. వివాహం జరి గిన కొన్నేళ్లకు భార్య విడిచిపెట్టి వెళ్లిందని ఈ క్రమంలో మద్యానికి బానిసయ్యాడని తెలి పారు.మద్యానికి బానిసై ఉద్యోగానికి సక్రమంగా వెళ్లకుండా తిరుగుతున్నాడని తెలిపారు. కా గా, మూడేళ్ల క్రిందట రెండో వివాహం చేసుకోగా ఇద్దరు పిల్లలు జన్మించారని తెలిపారు. అయినా మద్యం తాగటం మానడం లేదని, దీంతో పాటు విధులకు కూడా గైర్హాజరవుతున్నాడన్నారు. వారం కిందట తన స్వగ్రామమైన పాత్రాపురం వచ్చాడు. మద్యం సేవిస్తూ తిరుగుతుండడంతో తల్లిదండ్రులు మందలించారు. మనస్తాపానికి గురై మద్యం మత్తులో సోమవారం ఉదయం పురుగుల మందు తాగి ఆత్మాహత్యాహత్యానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంకటాపురం ప్ర భుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికి త్స పొందుతూ మృతి చెందాడని పేర్కొన్నా రు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి



రేగొండ: సమావేశంలో మాట్లాడుతున్న శామ్యూల్



చిట్యాల: మాట్లాడుతున్న నాగేశ్వర్‌రావు

రేగొండ: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు పూర్తి స్థాయి వసతులు కల్పించాలని మండల ప్రత్యేక అధికారి శామ్యూల్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రంలో ఏ ఒక్క ఓటరుకు ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో విద్యుత్, నీటి వసతితో పాటు ఫర్నిచర్, నీడ కోసం టెంట్‌లను సైతం ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వైద్య సిబ్బంది ఉండేలా చూడాలన్నారు. వృద్ధులు, దివ్యాంగులు కేంద్రాల్లోకి వెళ్లేందుకు విధిగా ర్యాంపులు, వీల్ చైర్లు ఏర్పాటు చేసి వారికి ఓటింగ్‌లో సహాయపడేందుకు సిబ్బంది అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

విధులు సక్రమంగా నిర్వర్తించాలి

చిట్యాల: పార్లమెంట్ ఎన్నికల విధులకు హాజరు కానున్న అంగన్ వాడీ టీచర్లు సక్రమంగా తమ విధులను నిర్వర్తించాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి నాగేశ్వర్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మూడు మండలాలు.. చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లికి చెందిన అంగన్‌వాడీ టీచర్లకు ఎన్నికల విధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ టీచర్లు పోలింగ్ బూత్‌ల వద్దకు వచ్చిన దివ్యాంగులు, వృద్ధులు ఓటు వినియోగించుకునేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. అలాగే అక్కడికి వచ్చిన వారికి మంచి నీటి వసతి కల్పించాలని కోరారు. ఓటు కోసం వచ్చిన వృద్ధులు, దివ్యాంగులను వీల్ చేర్లలో తీసుకుని పోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు జయసుధ, సరోజ, మాధవి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న ఎస్సై భవానిసేన్

కాళేశ్వరం: పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ అన్నారు. సోమవారం మహదేవపూర్ మండలం బీరాసాగర్ గ్రామంలో ఎస్సై ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోకి అనుమానిత వ్యక్తులు వచ్చిన, కనిపించిన పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. యువత మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. చెడు వ్యసనాలకు బానిసకావొద్దని, అసాంఘిక కార్యకలాపాలకు అలవాటు పడద్దన్నారు. యువత గుడుంబా, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. అటవీ ప్రాంతంలో వణ్య ప్రాణుల కోసం కోసం విద్యుత్ వైర్లు అమర్చితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



కాళేశ్వరం: పార్టీలో చేరిన నాయకులతో మంత్రి శ్రీధర్‌బాబు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం చంద్రుపల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు బీఆర్‌ఎస్‌ను వీడి సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండలంలోని దన్నాడ గ్రామంలో ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. చంద్రుపల్లి మాజీ సర్పంచ్ సురేందర్, ఉప సర్పంచ్ ఇంద్రాసేన, బీఆర్‌ఎస్ నాయకుడు సంతోష్, మాజీ వార్డు సభ్యుడు రాజసదవల్, సమ్మయ్య, లింగయ్య, నరేందర్, శ్రావణ్, రాజయ్య, బాపు సోదారి సత్యనారాయణ, సాంబమూర్తి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుర్సింగ బాపు, మాజీ సర్పంచ్ వేమునూరి రమ శేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు జాడి బాలమల్లు, ఎస్సీసెల్ మండల ప్రధానకార్యదర్శి శివరామకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, ఎంపీపీ రాణిబాయి, జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్ ,సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

మహాముత్తారం: మండలంలోని బోర్లగూడెం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ గ్రామ యూత్ అధ్యక్షుడు రామగిరి రాజు, కొత్తరేగులగూడెం గ్రామానికి చెందిన తాళ్ల మహేష్‌రెడ్డి సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, కాంగ్రెస్ నాయకులు నవరాంనాయక్, సాంబశివరెడ్డి తదితరులు ఉన్నారు.

ఆలయాభివృద్ధికి విరాళం అందజేత



విరాళం అందిస్తున్న డాక్టర్ రవీందర్‌రావు

టేకుమట్ల: మండల కేంద్రానికి చెందిన వైద్యుడు రవీందర్‌రావు రాఘవరెడ్డిపేట శివాలయ అభివృద్ధి కోసం సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు రూ.20వేల విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. పురాతన శివాలయ అభివృద్ధికి దాతల సాయం కోరుతున్నామని, అందులో భాగంగానే అడగగానే విరాళాన్ని అందించిన రవీందర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దంగ కుమారస్వామి, సభ్యులు సోమ రమేష్, రమేష్, బొంకూరు రాములు, తుమ్మేటి సురేందర్ రెడ్డి, పసరగొండ లక్ష్మన్‌తో పాటు తదితరులు ఉన్నారు.

10 నుంచి బ్రహ్మోత్సవాలు

శాయంపేట : ఈనెల 10వ తేదీ నుంచి 13 వరకు మండల కేంద్రంలోని శివమార్కండేయ స్వామి, వేంకటేశ్వరస్వామి, ఏకాదశ వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్యప్రకాశ్ తెలిపారు. ఈ మేరకు ఆలయ ప్రాగణంలో సోమావారం కరపత్రాలను ఆవిష్కరించారు. 10న అంకురార్పణ, 11న గణపతిపూజ, పుణ్యాహవాచనం, రుత్విగ్వరణం, అగ్నిస్థాపన, బేరితాడనం, ధ్వజారోహనం, మండల దేవతాపూజానం, ఎదుర్కొలు, 12న పంచామృత అభిషేకాలు, శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి, పర్వత వర్ధని సమేత శివ మార్కండేయ స్వామి కల్యాణ మహోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 13న షష్టి సుదర్శన హోమం, చండిహోమం, పూర్ణాహుతి, ధ్వజవరోహనం ఉత్సవ పరిసమాప్తి ఉంటుందని తెలిపారు. గ్రామస్తులు బాసాని లక్ష్మినారాయణ, వెంకటేశ్వర్లు, వనం సదానందం, బాల్నె తిలక్‌బాబు, బాసాని బాలకృష్ణ, మల్లికార్జున్, మామిడి రవి పాల్గొన్నారు.

విద్యార్థుల వికాసమే ధ్యేయం

నర్సంపేట : విద్యార్థుల వికాసమే ధ్యేయంగా వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి తెలిపారు. బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్‌లో 1 నుంచి 9వ తరగతి వరకు చదువుతన్న విద్యార్థులకు ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. వేసవి సెలవుల్లో విద్యార్థులను సెల్‌ఫోన్‌కి దూరంగా ఉంచుతూ వారి మానసిక, శారీరక ఉన్నతి కోసం యోగా, కరాటే, తదితర అంశాల్లో శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. డాక్టర్ వనజ మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, మానసిక అభివృద్ధికి భగవద్గీత బోధన దోహదపడుతుందని చెప్పారు. తొలుత యోగా, కరాటే, డాన్స్, అబాకస్, గేమ్స్, చెస్, తదితర అంశాల్లో శిక్షణ ఇచ్చారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలి



పిల్లలకు ప్రోగ్రెస్ కార్డులు ఇస్తున్న సీడీపీఓ రాధిక, సిబ్బంది

మల్హర్: మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని మహదేవపూర్ సీడీపీఓ రాధిక అన్నారు. మండలంలోని కొండంపేట 1 అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం ఈసీసీఈ అన్యువల్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 18 మంది చిన్నారులకు ప్రోగ్రెస్ కార్డులను అందించారు. అనంతరం రాధిక మాట్లాడుతూ.. పిల్లల అభివృద్ధి గుర్తించి తల్లిదండ్రులకు రాధిక తెలియజేశారు. అనంతరం పిల్లలతో అభినయ గీతాలు, డ్యాన్స్ ప్రోగాంలు నిర్వహించారు. సూపర్‌వైజర్ సరస్వతి, అంగన్‌వాడీ టీచర్స్ కల్యాణి, ఏఎన్‌ఎం విజయ, ఆయాలు పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్‌గా ప్రశాంత్‌రెడ్డి



ప్రశాంత్‌రెడ్డిని సన్మానిస్తున్న సిబ్బంది

కాటారం: ఎట్టకేలకు కాటారం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నూతన చైర్మన్ ఎన్నిక ప్రక్రియ సోమవారం పూర్తయింది. చైర్మన్‌గా గంగారం గ్రామానికి చెందిన డైరెక్టర్ తోటపల్లి ప్రశాంత్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా దబ్బెట స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరి ఎన్నికను జిల్లా సహకార అధికారి శైలజ అధికారికంగా ప్రకటించారు. కాటారం పీఏసీఎస్ చైర్మన్‌గా ఉన్న చల్ల నారాయణరెడ్డిపై సభ్యులు అవిశ్వాసం ప్రకటించారు. మార్చి 11న అవిశ్వాస తీర్మానంపై బలనిరూపణ జరగాల్సి ఉండగా నారాయణరెడ్డి కోర్టును ఆశ్రయించడంతో మధ్యంతర ఉత్తర్వులు వెలువడ్డాయి. అనంతరం సహకార శాఖ అధికారులు కౌంటర్ దాఖలు చేయడంతో పలు నిబంధనలతో అవిశ్వాసంపై మార్గం సుగుమం అయింది. ఏప్రిల్ 15న అవిశ్వాస తీర్మానంపై సంబంధిత అధికారులు సమావేశం నిర్వహించి ఫలితాన్ని సీల్డు కవర్ ద్వారా కోర్టుకు సమర్పించారు. ఏప్రిల్ 24న కోర్టు పిటిషన్ డిస్మిస్ చేయడంతో చల్ల నారాయణరెడ్డిపై అవిశ్వాసం నెగ్గినట్లు డీసీఓ ప్రకటించి చైర్మన్ ఎన్నికకు ఉత్తర్వులు జారీ చేశారు. 13 మంది సభ్యులకు గాను 10 మంది సభ్యులు హాజరై చైర్మన్‌గా ప్రశాంత్‌రెడ్డి, వైస్ చైర్మన్ దబ్బెట స్వామిని ఎన్నుకుంటున్నట్లు మద్దతు తెలిపారు. చివరగా చైర్మన్‌గా ప్రశాంత్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా స్వామి ఎన్నికైనట్లు డీసీఓ ప్రకటించారు. అనంతరం చైర్మన్ బాధ్యతలు స్వీకరించగా నూతన చైర్మన్‌ను సీఈఓ సతీశ్, సిబ్బంది సన్మానించారు.

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన కేసీఆర్



ఏటూరునాగారం : రొయ్యూర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు



వాజేడులో..

ఏటూరునాగారం: మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని బీఆర్‌ఎస్ మండల నాయకుడు కాళ్ల రామకృష్ణ అన్నారు. బీ ఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలోని 12వ వార్డులో మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి మాలోతు కవితను గెలిపించాలని కోరుతూ ప్రచా రాన్ని చేపట్టామన్నారు. ఇంటింటి ప్రచారం చేప ట్టారు. కార్యక్రమంలో గంపల రవి, జగటిలాలు, కాళ్ల సతీష్, అరవింద్, ప్రభాస్, కార్తీక్ పాల్గొన్నారు. అలాగే రొయ్యూర్‌లోని ఉపాధి హామీ కూలీల వ ద్దకు, గ్రామాల్లోని ప్రజల వద్దకు వెళ్లి ఎంపీ కవితను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్ కోరారు. రొయ్యూర్, శంకరా జుపల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారాన్ని చేపట్టారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఈశ్వర్ సమత, అశోక్, సప్పిడి రాంనర్సయ్య, మల్లారెడ్డి, కర్ర రవీందర్, కురుమ శ్రీను, లక్ష్మి నారాయణ, తీగల సమ్మయ్య, తిరుపతి, రమేష్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

కవితను గెలిపించండి

వాజేడు : మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితను గెలిపించాలని కోరుతూ బీఆర్‌ఎస్ కార్యకర్తలు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రం పరిధిలోని నాగారం గ్రామంలో బీఆర్‌ఎస్ కార్యకర్తలు ప్రతీ ఇంటికి వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు ఉన్నారు.

రాహుల్‌గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం



భూపాలపల్లి రూరల్: ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నాయకులు

భూపాలపల్లి రూరల్: కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. వరంగల్ ఎంపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని కోరుతూ మున్సిపాలిటీ పరిధిలోని 4, 22, 23 వార్డుల్లో ఆ పార్టీ నాయకులు సోమవారం ప్రచారం నిర్వహించారు. భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం పార్టీల నాయకులు, కార్యకర్తలు కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అదే విధంగా పార్టీ సీనియర్ నాయకుడు చల్లూరి సమ్మయ్య ఆధ్వర్యంలో గడ్డిగానిపల్లిలో, ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో కేటీకే 5వ గనిలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 100 రోజుల్లోనే ఐదు గ్యారంటీలను పూర్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు సీపీఐ కార్యదర్శి సోత్కు ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌన్సిలర్లు, ముంజాల రవీందర్, దాట్ల శ్రీనివాస్, శిరుప అనిల్, పిల్లలమర్రి నారాయణ, కురిమిళ్ల రజిత శ్రీనివాస్, పట్టణ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు క్యాతరాజు సాంబమూర్తి, పైడిపల్లి రమేష్, తాటి అశోక్, ఆకుల మల్లేష్ గౌడ్, చెరుకు తోట శ్రీరాములు, వార్డు నాయకులు హఫీజ్, సతీష్, సునీల్, అనిల్ పాల్గొన్నారు.


కొనసాగుతున్న ప్రచారం

మహాముత్తారం: పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరందుకుంది. సోమవారం మండలంలోని గండికామారం, పోలారం, స్తంభంపల్లి, ములుగుపల్లి తదితర గ్రామాల్లో పార్టీ నాయకులు ఉపాధి హామీ పనులకు వెళ్లిన కూలీల వద్దకు వెళ్లి చేతి గుర్తుపై ఓటు వేసి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల రాజబాపు, మాజీ ఎంపీపీ కిషన్‌నాయక్, ఇనుగొండ వెంకట్‌రెడ్డి, పుట్టపాక రాజయ్య, తాటి లచ్చయ్య, జాడి రాజయ్య, తూటి భాస్కర్‌రెడ్డి, రాజబాపు ఉన్నారు.

నలుగురికి గాయాలు

చిట్యాల: రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలైన సంఘటన మండలంలోని అందుకుతండా గ్రామ శివారులో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గిద్దముత్తారం నుంచి చిట్యాలకు వస్తున్న ఆటోను పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం ఒడెడుకు చెందిన ద్విచక్ర వాహనదారుడు వేగంతో వచ్చి మూలమలుపు వద్ద అదుపు తప్పి ఢీకొట్టాడు. దీంతో ఆటో బోల్తా పడి అందులో ఉన్న చిట్యాలకు చెందిన శ్రీనివాస్, మాసు రాజయ్య, అందుకుతండా గ్రామానికి చెందిన ప్రమోద్‌కుమార్, ఒడేడుకు చెందిన అనిల్‌కు తీవ్ర గాయాలైయ్యాయి. వారిని స్థానిక సివిల్ ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు.

విద్యుత్‌షాక్‌తో యువకుడి మృతి



హరికృష్ణ(ఫైల్)

మల్హర్: విద్యుత్‌షాక్‌తో యువకుడు మృతి చెందిన సంఘటన మల్హర్ మండలంలోని రుద్రారం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. కొయ్యూరు ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. రుద్రారం ఊర చెరువు మోడలింగ్ అభివృద్ధి పనులు, గండి పూడిక పనులు కొనసాగుతున్నాయి. దీంట్లో భాగంగా ఉమ్మడి కరీంనగర్ ముంజపల్లి పరిధిలోని మారెడుపల్లి గ్రామానికి చెందిన హరికృష్ణ (27) ఓ కంపెనీలో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. చెరువు కట్టపై నీళ్లు కొట్టడానికి సమీపంలోని బోర్ వద్దకు వాటర్ ట్యాంకర్‌తో వెళ్లాడు. ఈ క్రమంలో ట్యాంకర్‌లో నీళ్లు నింపుకోని, ట్యాంకర్‌కు క్యాప్ పెడుతున్న క్రమంలో పైన ఉన్న విద్యుత్ వైరు చేతికి తగిలి షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని భూపాలపల్లి ప్రభుత్వ ఆస్పత్రి తరలించారు. తండ్రి రామయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

బాధిత కుటుంబాలకు భరోసా



మంగపేట: ఆర్థికసాయం చేస్తున్న ట్రాన్స్‌జెండర్లు



ఏటూరునాగారం: పరామర్శిస్తున్న మనోజ్



గోవిందరావుపేట: హరిబాబు కుటుంబాన్ని పరామర్శిస్తున్న లక్ష్మణ్

మంగపేట : రోడ్డు ప్రమాదంలో ఇంటి పెద్దను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న నిరుపేద కుటుంబానికి ట్రాన్స్‌జెండర్లు సోమవారం ఆర్థికసాయం అందించి ఔదార్యాన్ని చాటుకుని ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన బందెల సాంబయ్య ఫొటోగ్రాఫర్‌గా వృత్తి చేసుకుంటు భార్య ఇద్దరు పిల్లలతో జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో వృత్తిరీత్యా ఏటూరునాగారం వెళ్లి వస్తున్న క్రమంలో ఈనెల 2న రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుడి కుటుంబానికి ఉండేందుకు సొంత ఇల్లు కూడా లేదని తెలుసుకున్న మండలానికి చెందిన ట్రాన్స్‌జెండర్స్ ఇసం ఇందు, లహరి, ఇంద్రజ వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతుడి భార్య అశ్వినికి రూ. 6 వేల నగదు అందజేశారు. తమ వంతుగా సాయం అందించాలనుకున్న వారు మంగపేట ఫొటోగ్రాఫర్స్ సంఘం మండల అధ్యక్షుడు అక్కపెల్లి నరేష్‌ను సంప్రదించారు. వారిని పలువురు అభినందిస్తు వారిని స్ఫూర్తిగా తీసుకుని బాధిత కుటుంబానికి అండగా నిలవాలని సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల్లో పోస్టు చేశారు.

ఏటూరునాగారం : మండల కేంద్రంలోని 3వ వార్డుకు చెందిన బాస బుల్లయ్య ఆదివారం పిడుగు పడి మృతి చెందడంతో స్థానిక కాంగ్రెస్ నాయకుడు ఎర్రబెల్లి మనోజ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం సోమవారం అందజేశారు. వారి వెంట నాయకులు ఉన్నారు.

గోవిందరావుపేట: జెడ్పీటీసీ తుమ్మల హరిబాబు తల్లి టాన్యారాణి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ సోమవారం మండల కేంద్రంలోని జెడ్పీటీసీ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో నాయకులు కాకులమర్రి ప్రదీప్‌రావు, సీనియర్ నాయకులు పిన్నింటి మధుసూదన్‌రెడ్డి, బొల్లం ప్రసాద్, భూరెడ్డి మధు ఉన్నారు.